ప్రజాశక్తి

సోమవారం 21 ఏప్రిల్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

వేగంగా భూముల రీ సర్వే

తొలి విడత 14 గ్రామాల ఎంపిక

గ్రామాల వారీగా బృందాల పర్యటన

మండలానికి ఒక గ్రామం ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గత ప్రభుత్వ హయంలో చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను తిరిగి కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం హయంలో తొలి విడత జిల్లాలో 14 గ్రామాలను ఎంపిక చేశారు. ఈ సర్వేలో భాగంగా పైలట్ ప్రాజెక్టులో భాగంగా మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేశారు. ప్రస్తుతం 14 గ్రామాల్లో సర్వే తుదిదశకు చేరింది. (బ్రాకెట్‌లో మండలం పేరు)లచ్చన్న గుడిపూడి (తాడికొండ), మందపాడు (మేడికొండూరు), వడ్డమాను (తుళ్లూరు), జడవల్లి (పొన్నూరు), పెరికలపూడి (దుగ్గిరాల), మంచాల (చేబ్రోలు), కాంద్రుపాడు (కాకుమాను), మెరికపూడి (ఫిరంగిపురం), మల్లాయపాలెం (ప్రత్తిపాడు), అనమర్లపూడి (పెదకాకాని), చినపలకలూరు (గుంటూరు పశ్చిమ), పెదరావూరు (తెనాలి), జొన్నలగడ్డ (గుంటూరు తూర్పు), కుంచవరం (కొల్లిపర) గ్రామాలలో సర్వే కొనసాగుతోంది. ఒక్కో గ్రామంలో 200 నుంచి 250 ఎకరాలను తొలుత సర్వే చేయాలని నిర్ణయించారు. రోజుకు కేవలం 20 ఎకరాలను మాత్రమే సర్వే చేయాలని తలపెట్టారు. సర్వేలో తొలి విడతగా ప్రభుత్వ భూములు, చెరువు, పోరంబోకు భూములు, అసైన్డ్ వివరాలను కూడా నమోదు చేస్తారు. ప్రధానంగా గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ, చెరువు, కుంటలు, పోరంబోకు భూములు ఎక్కడ ఉన్నాయి. ఈ భూములు ఎవరి అధీనంలో ఉన్నాయి. ప్రభుత్వం ఎవరికి పంపిణీ చేసింది. ఎవరు అనుభవిస్తున్నారనే వివరాలను కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. రెవెన్యూ అధికారులు తొలుత ఈ సమాచారం నమోదు చేసిన తరువాత సర్వేకు సంబంధించి రైతులకు సమాచారం ఇవ్వాలి. జిల్లాలో మొత్తం 173 గ్రామాలు ఉండగా గత ప్రభుత్వ హయం లో 62 గ్రామాల్లో సర్వే పూం ్తయింది. 64 గ్రామాల్లో అనేక సమ స్యలు ఉత్ప న్నం అయ్యాయి. గతంలో గ్రామ సభలు నిర్వ హించి సర్వే వి వ రా ల ను రైతులకు వివరించి వారితో లిఖితపూర్వకంగా వివరాలు తీసుకుని నమోదు చేశారు. అప్పట్లో అనేక వివాదాలు రావడంతో ప్రస్తుతం సర్వేలో వివాదాల పరిష్కారం దిశగా సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. కానీ ఆయా గ్రామాల్లో ఇంకా సర్వే ప్రారంభించాల్సి ఉంది. ప్రస్తుతం వివాదాలకు దూరంగా సర్వే చేసేందుకు రోజుకు గరిష్ఠంగా 20 ఎకరాలను మాత్రమే ఎంపిక చేశారు. దాదాపు ఐదు నెలల పాటు సర్వే చేసేందుకు ప్రభుత్వం అధికారులకు గడువు ఇచ్చింది. జనవరి 20 నుంచి ప్రారంభం అయిన సర్వే దాదాపు నాలుగు నెలలు గా కొనసాగుతోంది. అధికారుల వద్ద ఉన్న రికార్డుల ఆధారంగా ప్రభుత్వ రికార్డులో ఉన్న వివరాలను సరిచూసుకుని హక్కుపత్రాలను నిర్ధారించనున్నారు. వివాదాలు వస్తే మొబైల్ మేజిస్ట్రేట్‌తో పాటు వివిధ హోదాల్లో ఉన్న ఉన్నతాధికారులకు కూడా భూ యజమానులు ఫిర్యాదు చేయవచ్చునని ప్రజలకు సూచిస్తున్నారు. ఒక్కో బృందంలో ఇద్దరు విలేజ్ సర్వేయర్లు, విలేజ్ రెవెన్యూ అధికారి, గ్రామ రెవెన్యూ సహాయకుడు (విఆర్ఏ) ఉన్నారు.

డిఎస్సీ నోటిఫికేషన్ వచ్చేసింది

- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 1143 పోస్టులు

- జూన్ 6 నుండి ఆన్‌లైన్ పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

అభ్యర్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మండల పరిషత్, జెడ్పీ, మున్సిపల్, గురుకులాలు ఇతర మేనేజ్‌మెంట్లకు సంబంధించిన పాఠశాలల్లో అన్ని సబ్జెక్టులు కలిపి 1,143 ఖాళీలను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. అదే విధంగా జోనల్ పోస్టులకు సంబంధించి జోన్-3లో 570 ఖాళీలు భర్తీ చేయనున్నారు. 2018 తర్వాత టీచర్ పోస్టుల భర్తీ చేపట్టకపోవటంతో అభ్యర్థులు పెద్ద ఎత్తున పోటీ పడుతున్నారు. ఇప్పటికే సంవత్సర కాలంగా అభ్యర్థులు కోచింగ్ కేంద్రాల్లో శిక్షణ పొందుతున్నారు. నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో శిక్షణ కార్యక్రమాలు మరింత ఊపందుకోనున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని వాగ్ధానం చేసినా వివిధ కారణాలతో వాయిదా వేస్తూ వచ్చారు. ఎస్సీ వర్గీకరణ, పోస్టుల ఖాళీలపై స్పష్టత వచ్చిన నేపథ్యంలో ఆదివారం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుండే అంటే ఏప్రిల్ 20 నుండి మే15 వరకూ ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. అయితే గతేడాది ఫిబ్రవరిలో ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ జారీ చేసినప్పుడు అభ్యర్థులు ఫీజు చెల్లించి, దరఖాస్తు చేశారు. ఆతర్వాత ఆ నోఫికేషన్ రద్దు అయ్యింది. కావున గతంలో ఫీజు చెల్లించిన వారు ఇప్పుడు చెల్లించాల్సిన అవసరం లేదు. దరఖాస్తు ఫారం కొత్తగా నింపితే సరిపోతుంది. జూన్ 6 నుండి జులై 6 వరకూ ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తారు.నోటిఫికేషన్ విడుదలైన నాటి నుండి పరీక్షల ప్రారంభం కావటానికి గడువు 46 రోజులు ఇచ్చారు. ఈనేపథ్యంలో పరీక్షల ప్రిపరేషన్‌కు ఇచ్చిన గడువు పట్ల అభ్యర్థుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొత్తగా పరీక్షకు సిద్ధం అవుతున్న వారు సమయం సరిపోదని, గడువు కనీసం 90 రోజులు ఇవ్వాలని కోరుతున్నారు. అదే విధంగా ఎపి రెసిడెన్సియల్, ఆదర్శ పాఠశాలలు, సాంఘిక, గిరిజన, బిసి సంక్షేమ గురుకులాల పోస్టులు రాష్ట్ర, జోనల్ స్థాయిలో భర్తీ చేస్తారు. వీటిలో గుంటూరు, ప్రకాశం, నెల్లూరుకు సంబంధించిన

2లో

పోస్టుల వారీగా ఉమ్మడి జిల్లాలో ఖాళీలు

ఎస్.ఎ లాంగ్వేజ్ 1	42
ఎస్.ఎ హిందీ	57
ఎస్.ఎ.ఇంగ్లీషు	69
ఎస్.ఎ. గణితం	35
ఎస్.ఎ.పిఎస్	58
ఎస్.ఎ. బయాలజీ	86
ఎస్.ఎ. సోషల్	109
ఎస్.ఎ. ఫిజికల్ ఎడ్యుకేషన్	166
ఎస్‌జిటి	521
మొత్తం	1143

ఖరీఫ్‌కు ముందస్తు సన్నద్ధత

వ్యవసాయ శాఖ జిల్లా అధికారి

ఎన్. వెంకటేశ్వర్లు 8లో

క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

ప్రజాశక్తి తెనాలి

వివరాలు వెల్లడిస్తున్న సిఐ మల్లికార్జున రావు

క్రికెట్ బెట్టింగుకు పాల్పడుతున్న నలుగురు జూదరులను పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. పట్టణ వన్ టౌన్ సిఐ వి మల్లికార్జున రావు వెల్లడించిన వివరాల ప్రకారం స్థానిక అమరావతి లాడ్జిలో క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న సిఐ, తన సిబ్బందితో దాడి చేశారు. ఘటనా స్థలంలో బెట్టింగు కు పాల్పడుతున్న పలసల పద్మారావు, మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి నుంచి రూ.11,860 నగదు, లాప్టాప్, ట్యాబ్, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దాడిలో సిబ్బంది వెంకటేష్, షరీఫ్, చిరంజీవి, గోపిరాజు ప్రభాకరమూర్తి పాల్గొనట్లు చెప్పారు.



తమ సమస్యలను నూరిఫాతిమాకు వివరిస్తున్న మహిళలు

సంధ్య బార్ ఎదుట స్థానికుల ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక నందివెలుగు రోడ్డులో ఉన్న సంధ్య బార్ అండ్ రెస్టారెంట్ దగ్గర ఆదివారం స్థానికులు ఆందోళనకు దిగారు. బార్ వల్ల తమకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. బార్ నుండి వచ్చే అధిక శబ్దం, రాత్రిపూట జరిగే గొడవలు, మద్యం మత్తులో ఉన్న వ్యక్తుల వల్ల తమకు ప్రశాంతత లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు భయంతో బయటకు రావడానికి కూడా వెనుకాడు తున్నారని వారు ఆరోపించారు. ఈ సమస్యను స్థానిక నాయకుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో, నేరుగా ధర్నాకు దిగినట్లు వారు తెలిపారు. బార్ వల్ల తమకు ఎదురవుతున్న ఇబ్బందులను స్థానికులు వైసిపి నగర అధ్యక్షులు నూరి ఫాతిమాకి వివరించారు. వారి ఆవేదనను అర్థం చేసుకుని, ఎక్సైజ్ అధికారులకు ఈ విషయాన్ని వెంటనే తెలియజేశారు. బార్ యాజమాన్యంతో కూడా మాట్లాడి, స్థానికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆమె అధికారులను కోరారు.

అక్రమ మట్టి తవ్వకాలు నిలిపివేత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామంలో సర్వే నెంబరు 281 ఆచార్యుల చెరువు లో ఎటువంటి అనుమతులు లేకుండా, అక్రమంగా మట్టిని తవ్వి, తరలిస్తున్న 3 జెసిబిలు, 18 ట్రాక్టర్లను విజిలెన్సు అధికారులు ఆదివారం పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు యడ్లపాడు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, నర్సరావుపేట మైన్స్ అండ్ జియాలజీ అధికారులు కలిసి ఈ దాడులలో పాల్గొన్నారు. విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ పి.శివాజీ, జియాలజిస్ట్ అనిల్ బాబు, అగ్రికల్చరల్ ఆఫీసర్ ఆదినారాయణ , మైన్స్ అండ్ జియాలజి అధికారిణి నాగిని పాల్గొన్నారు.

డిఎస్సీ నోటిఫికేషన్ వచ్చేసింది

(మొదటి పేజీ తరువాయి)

జోన్-3లో 570 పోస్టులు భర్తీ చేయనున్నారు. వీటిలో పిజిటి-31, టీజీటీ-470, పీడీ-2, పిఈటి-67 ఖాళీలు ఉన్నాయి. అలాగే గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎస్జీటి 10, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 6 ఖాళీలు ఉన్నాయి. వయో పరిమితికి సంబంధించి జనరల్ అభ్యర్థులకు 44 ఏళ్లుగా నిర్ధారించారు. 2024 జులై 1 నాటికి 18 ఏళ్లకన్నా తక్కువగా..44 ఏళ్లకన్నా ఎక్కువగా ఉండకూడదు. రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులకు 49 ఏళ్ళు, దివ్యాంగులకు 54 ఏళ్ల వయోపరిమితి ఉంటుంది.

భావితరాల గురించి ఆలోచించే వ్యక్తి చంద్రబాబు : కేంద్ర మంత్రి పెమ్మసాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాబోయే తరాల అభివృద్ధి గురించి ఇప్పటి నుంచే ఆలోచించే అత్యంత ముందుచూపు కలిగిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన పుస్తకావిష్కరణలో ఆయన ప్రసంగించారు. శాసనమండలి మాజీ సభ్యులు టీడీ జనార్దన్ ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ చంద్రబాబు జీవితం ఒక రాజకీయ డిక్షనరీగా అభివర్ణించారు. రాజకీయ నాయకులు చంద్రబాబు చూసి చాలా నేర్చుకోవాల్సి ఉందన్నారు. ఆయనను విజనరీ లీడర్ అని ఎందుకు అంటారంటే... ఔటర్ రింగ్ రోడ్డుకు 70 మీటర్లకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేశారు. అయితే 140 మీటర్లు కావాలని బాబు గారు అడిగితే నితిన్ గడ్కరీఎందుకని ప్రశ్నించారు. నేనున్నా... లేకున్నా రాబోయే 50 సంవత్సరాల ప్రజల సౌకర్యాల నిమిత్తం 140 మీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు కావాలి అని గట్టిగా కోరిన వ్యక్తి అని పెమ్మసాని గుర్తు చేశారు. కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా చదువుకున్న వారికి, చదువుకోవాలని ఆశించే వారికి సహాయ సహకారాలు అందించడంలో ఆయన చొరవ తీసుకుంటారన్నారు. మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు ఉపసభాపతి రఘురామకృష్ణం రాజు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెం నాయుడు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యే లు పితాని సత్యనారాయణ, తెనాలి శ్రావణ్ కుమార్, పల్లా శ్రీనివాసరావు, రచయిత విక్రం, టిడిపి నాయకులు వర్ల రామయ్య, నన్నపనేని రాజకుమారి, పిల్లి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా గుంటూరులోని ఫోనిక్స్‌మాల్‌లో ఆదివారం ఫైర్‌సేఫ్టీ గురించి మాల్ సిబ్బందికి అగ్నిమాపక అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ, జోన్ -3 ప్రాంతీయ అగ్నిమాపకాధికారి ఎంఎస్కా జిలాని పాల్గొన్నారు. మాల్స్‌లో అగ్నిప్రమాదం జరిగితే పొగ ఏవిధంగా వ్యాపిస్తుంది, దానిని నిర్మూలించే మార్గాలు, మాల్ సిబ్బంది, మాల్‌లోని ప్రజల్ని సురక్షితంగా బయటకు తీసుకొచ్చే విధానాలు, మాల్‌లోని అగ్నిమాపక పరికరాల గురించి వివరించారు. సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి కె.కష్టారెడ్డి ఈవారం రోజులు వివిధ సంస్థల్లో అగ్నిమాపక అవగాహన కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ రత్నమన్మోహన్, సబ్ ట్రెజరీ ఆఫీసర్ బి. శ్రీనివాసులరెడ్డి, ఫోనిక్స్ మాల్ మేనేజర్ చైతన్య, గుంటూరు-1 అగ్నిమాపక కేంద్ర సిబ్బంది, గుంటూరు-2 అగ్నిమాపక కేంద్ర సిబ్బంది, ఫోనిక్స్ మాల్ సిబ్బంది పాల్గొనటం జరిగింది.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సిఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు గుంటూరులో ఆదివారం ఘనంగా జరిగాయి. స్థానిక బృందావన్ గార్డెన్స్ సెంటర్‌లో జరిగిన వేడుకల్లో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , మేయర్ సజీల, టిడిపి నాయకులు డేగల ప్రభాకర్, కోవెలమూడి రవీంద్ర, కనపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. టిడిపి జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యేలు తెనాలిశ్రావణ్‌కుమార్, గళ్ళా మాధవి, నసీర్ అహ్మద్,నాయకులు డేగల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. గల్లా మాధవి కార్యాలయంలో కూడా వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు. బిసి సెల్ అధ్యక్షులు చంద్రగిరి బాబు గుంటూరు ప్రభుత్వ వైద్యశాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గళ్ళా సమావేశం మాధవి ప్రారంభించి, అన్నార్తులకు భోజనాన్ని వడ్డించారు. అరండల్ పేటలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కసుకుర్తి హనుమంతురావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి, జోన్ 5 ఇంచార్జీ కోవెలమూడి రవీంద్ర (నానీ)లు కేక్ కటింగ్ నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి, మద్దిరాల మ్యానీ, సుఖవాసి శ్రీనివాస రావు, కొమ్మినేని కోటేశ్వరరావు, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, ఈరంటి వర ప్రసాద్, మానం శ్రీనివాస్,మాసుకొండ శివ ప్రసాద్,ముత్తినేని రాజేశ్, సింగంశెట్టి వీరయ్య, నాగూర్, పోపూరి నరేంద్ర, రావిపాటి సాయి, కోరంగి శీను, సుభాని, గాలం వెంకటేశ్వర్లు, ఏపీ యాదవ్, లామ్ వర్ధన్ రావు, వడ్లమూడి వెంకటేశ్వరరావు,రబ్బానీ,దాసరి రమణ, జ్యోతి,దగ్గు కిరణ్, మర్రిపాటి శ్రీను, బండారు వెంకటేశ్వర రావు, చెంబేటి మణి కుమారి, శివ లీల, శివ జ్యోతి,నాగూర, కరీమూన్,ఆసియా,కొల్లి అనిల్, తన్నీరు కృష్ణ, గుర్రం ప్రసాద్, మొవ్వ వేణు, నిరీక్షణ, అబ్దుల్ రహీం, డా. కల్యాన,వల్లం శెట్టి వీరయ్య, కోనికి వినోద్ తదితరులు పాల్గొన్నారు

రజకులకు రక్షణ చట్టం అమలు చేయాలి

ఆర్‌విఎస్ ఏడో మహాసభలో నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం ఏడో రాష్ట్ర మహాసభలు కొండపల్లిలోని డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ ఆడిటోరియం గ్రౌండ్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘం ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ నుండి ర్యాలీగా బయలుదేరి చిట్యాల ఐలమ్మ వేదికగా నామకరణం చేసిన బహిరంగ సభ వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు చిక్కవరపు వెంకటరెడ్డయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో రజకుల కు రక్షణ చట్టం అమలు చేయాలని, రజకులకు చెరువులపై పూర్తిగా హక్కులు కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం మహా బహిరంగ సభలో నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు రజకుల సమస్యలపై మాట్లాడారు. గ్రామాలలో ఉన్న చెరువులపై పూర్తిగా హక్కులు రజకులకే కల్పించాలని, సాంఘిక బహిష్కరణకు గురవుతున్న సందర్భంగా రజకులకు రక్షణ చట్టం కల్పించాలని డిమాండ్ చేశారు. రజకులకు కార్పొరేషన్ ద్వారా తగు నిధులు కేటాయించి వారికి అభివృద్ధి కేటాయించాలని డిమాండ్ చేశారు. వీటన్నింటికీ ప్రభుత్వానికి ఎటువంటి ఖర్చు ఉండదని కేవలం ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేస్తే సరిపోతుందన్నారు. రజకులపై పాలకులకు చిత్తశుద్ధి లేదన్నారు. పార్టీలకు అతీతంగా తమ హక్కులను కాపాడుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మున్నూరు భాస్కరయ్య, రాష్ట్ర అధ్యక్షుడు సి.గురుశేఖర్, మాజీ కార్పొరేటర్ దోనేపూడి కాశీనాథ్, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు బొలియాశెట్టి శ్రీకాంత్, తాళ్లూరు శేఖర్, కొత్తలంక శ్రీహరి, బండారు శ్రీనివాస్, బొడ్డపాటి వేణుగోపాలరావు, తుమ్ములపూడి శేఖర్, బుద్ధవరపు వెంకట్రావు, కోనేటి రాజు, మడక రాజు, వల్లభాపురం వెంకటేశ్వరరావు, లింగాల పార్వతమ్మ, లింగాల నిర్మలమ్మ, సరోజిని, పాపారావు, శ్రీహరి, శేషారావు, ప్రచార కార్యదర్శి ఈదర రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలను వినుకొండలో జీవీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీనివాస నగర్ లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రి లో ఏపీ స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ముస్తాక్ అహ్మద్ తో కలిసి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం విఠంరాజుపల్లి సమీపంలోని సెయింట్ ఆన్స్ ఉషోదయ మానసిక వికలాంగుల పాఠశాలలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీఎం చంద్రబాబు పేరిట జీవీ ఆంజనేయులు విద్యార్థులకు అన్నదానం చేశారు. వినుకొండ బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ రజాక్, డాక్టర్ బి.బాలునాయక్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, బిజెపి నాయకులు లెనిన్, ఆయుబ్ ఖాన్,జనసేన నాయకులు నాగ శీను రాయల్, శంకర్ శ్రీనివాసరావు, పివి సురేష్ బాబు, సౌదాగర్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక శివాజీ చౌక్ కూడలిలో టిడిపి మాజీ కౌన్సిలర్ గుమ్మడి రమేష్ నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు, రచయిత డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి, కూటమి ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో పలువురు పేదలకు అన్నవితరణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ శేషగిరి, వాసుదేవనాయుడు, గుమ్మడి రవీంద్ర, టి.జెమిని ధూళిపాళ్ల కార్తీక్, పులివర్తి సుధీర్, మేక దినేష్, షేక్ తాజ్ బాషా, టి.బాలకృష్ణ, పి.గోపి, కె.ప్రశాంత్ తదితరులు పాల్గున్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ఆదివారం మంగళగిరి నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలియ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ నందం అబద్దయ్య, టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, జన్నాదుల బాలకఅష్ణ, వాకా మాధవరావు, గోశాల రాఘవ, వింజమూరు చంద్రశేఖర రావు, తదితరులు పాల్గన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

మంగళగిరి పట్టణం టిడ్కో గృహ సముదాయంలో ఆదివారం ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం పురస్కరించుకొని అవ్వారు సుబ్బారావు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. హాసిని మల్టీ స్పెషాలిటీ కంటి హస్పిటల్ డాక్టర్ రహీం భాష సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

దుగ్గిరాలలో ఆదివారం సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైలు పేటలోని అన్న క్యాంటీన్ వద్ద కేక్ కట్ చేసి పేదలకు ప్రత్యేక భోజనాలు ఏర్పాటు చేశారు. బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్ , మండల టిడిపి అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత, ఉన్నం ఝాన్సీ, వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి గూడూరు వెంకటరావు, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ కృష్ణ ప్రసాద్, టిడిపి నాయకులు గద్దె శ్రీనివాస్ వాసిరెడ్డి, శ్రీనివాసరావు పాటి బండ్ల కృష్ణ ప్రసాద్, కొరిటాల సురేష్ రవి యాదవ్, జున్ను ఖాన్, వల్లూరు నరసింహారావు, నక్క చిరంజీవి, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సీఎం జన్మదినం సందర్భంగా టిడిపి పల్నాడు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్తా, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి, కపిలవాయి విజయ్, పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి హనుమంతరావు, రాష్ట్ర తెలుగు యువత నాయకులు పొనుగొటి శ్రీనివాసరావు, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు మన్నాం షరీఫ్, పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, అంగన్వాడీ పల్నాడు జిల్లా అధ్యక్షురాలు కోసూరి రాధిక, మాబు, గుత్తా అంకమ్మ చౌదరి, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురి సౌత్

రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పాటుపడుతున్నారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం మాచర్ల రూరల్ మండలం, విజయపురి సౌత్ లో చంద్రబాబు జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు అట్టహాసం జరుపుకున్నారు. ఈ వేడుకల్లో టిడిపి నాయకులు నేరేటి వీరస్వామి యాదవ్, రాజ బోయిన మధు, డాక్టర్ బసిరెడ్డి, అప్పలరాజు మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

నాయకులకు కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదర్శమని మండల టిడిపి అధ్యక్షులు రమేష్ అన్నారు. ఆదివారం పెదకూరపాడులో, పాటిబండ్ల లోని కారుణ్య ఓల్డ్ ఏజ్ హెూమ్లో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా మండల పార్టి అధ్యక్షులు అర్థిమళ్ళ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ బెల్లంకొండ గోపాలరావు, డీసీసీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, రాష్ట్ర నాయి బ్రాహ్మణ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, రాష్ట్ర డోక్రా మహిళ ప్రధాన కార్యదర్శి గంగినేని లీలావతి, జిల్లా రైతు సంఘం నాయకులు భాష్యం ఆంజనేయులు, రాష్ట్ర జిల్లా మహిళా కార్యనిర్వహణ కార్యదర్శి షేక్ ముంతాజ్, పెదకూరపాడు మండలం మహిళా అధ్యక్షురాలు సరిపూడి కృష్ణకుమారి తదిరుతలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు సత్తెనపల్లి పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. రఘురాం నగర్ టిడిపి ప్రజా వేదిక లో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కేక్ కట్ చేసి చంద్రబాబు కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వెల్దుర్తి

సీఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కేకును మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కట్ చేసి, చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూలకంటి అక్కిరెడ్డి, జూలకంటి చిరంజీవి రెడ్డి, ఎస్ డి. అన్వర్, మంజుల అంజి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం కోట సెంటర్ లోని దివంగత డాక్టర్ కోడెల శివప్రసాదరావు కార్యాలయంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకఅష్ణ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోడెల అభిమానులు అధిక పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

సీఎం చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లిలో టీడీపీ మండల కార్యాలయంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన గ్రామ అధ్యక్షులు, కానుగోలు కోటేశ్వరరావు, మేకల రాజా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిరుదుగడ్డ రమేష్, కొలంటి మహేష్, కొవ్వూరి సురేష్, బడ్డు మహేంద్ర, పసుపులేటి అశోక్, , కొలంటి మాణిక్యరావు, మారుమాక అబ్రహం,తోటకూర ప్రవీణ్, కొల్లూరి అరుణ,గుంటుపల్లి లక్ష్మి ,కుంచనపల్లి గ్రామ టీడీపీ,జనసేన, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి టిడిపి మండల కార్యదర్శి కొన్ని శేషు, పెనుమా కార్యదర్శి పాలెపు వీరేంద్రనాథ్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగు మహిళా అధ్యక్షురాలు కోట స్వర్ణలత, తరిగోపుల లక్ష్మీ ప్రసన్న, పి జానీ ఖాన్, ఎస్కే ఖాదర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి ప్రాతూర్ రోడ్డు జాతీయ రహదారి వద్ద టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రాతూరు రోడ్డులో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందయ్య ప్రారంభించారు. అనంతరం పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టిడిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, టిటిడి బోర్డు మాజీ సభ్యులు రమణ, తెలుగు రైతు గుంటూరు జిల్లా నాయకులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు శంకర శెట్టి పిచ్చయ్య, ఎస్.కె నాగుల్, చిగురుపాటి సుబ్బారావు, నామ తోటి రాంబాబు, బెజ్జం రామకఅష్ణ, పాటిబండ్ల వెంకటేశ్వరరావు, కాసరగడ్డ శ్రీనివాసరావు, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల :

నిరంతర శ్రామికుడు సీఎం చంద్రబాబు అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వడ్డే ఓబన్న సెంటర్లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి.

ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురష్కరించుకుని మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో ఉన్న రోగులకు, తల్లీ బిడ్డ వార్డులోని బాలింతలకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలురి నరసింహారావు, మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, యేనుముల కేశవ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జున రావు, మద్దిగపు చినవెంకట్రామిరెడ్డి, మున్నా రాంబాబు, వజ్రం నాయక్, కజ్జం సైదయ్య, కంభంపాటి అనీల్, జానసేనా నాయకులు కొమెర లాలా కఅష్ణ, మాచర్ల పట్టణ బిజెపి అధ్యక్షులు ఓర్సు క్రాంతి, షేక్ అన్వర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి.

జెఎంజె ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వధార్ హెూమ్లో అంగలకుదురుకు చెందిన గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి ఆధ్వర్యంలో ఆదివారం సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. హెూమ్ లో ఆశ్రయం పొందుతున్న వారికి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో గణేష్ యూత్ బఅందం, స్వధార్ హెూమ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని

సీఎం జన్మదిన వేడుకలు ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు వలివేటి మురళి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు. బాలికల సంక్షేమ హాస్టల్లో కేక్ కట్టింగ్ చేసి బాలికలకు, ప్రజలకు స్వీట్లు పంచినారు.

ప్రజాశక్తి - నాదెండ్ల

స్థానిక గ్రంథాలయ శాఖలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రంథ పాలకులు రావూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఎండాకాలం దారినబోయే ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయోగపడతాయని టిడిపి మంగళగిరి నియోజకవర్గ నాయకులు నందం అబద్దయ్య తెలిపారు. ఆదివారం తాడేపల్లి బైపాస్ రోడ్ అండర్ పాస్ వద్ద టీడీపీ మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజులు పురస్కరించుకొని తాడేపల్లి ప్రాంతంలో ఐదు చోట్ల చలివేంద్రం ఏర్పాటు చేయడం, అందు కిరణ్ సర్వ తీసుకోవడం అభినందనీయమని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, వల్లభనేని వెంకటరావు, అన్ని కుసుమ, ఎండి హుస్సేన్, టి టి డి బోర్డు మాజీ సభ్యులు రమణ, పటాన్ కాసింఖాన్ తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - తాడికొండ

సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ఆదివారం తాడికొండ గ్రామంలోని ఎర్ర చంద్రమౌళి స్థలంలో బండ్లమూడి లింగయ్య చౌదరి ఆధ్వర్యంలో రమేష్ హాస్పటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షుడు తలసల ప్రసన్నకుమార్ మాజీ ఎంపీపీ రిజ్వానా, మధుసూదన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నూతన వస్త్రాల బహూకరణ

ప్రజాశక్తి - ఏఎన్‌యు

సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండలరావు సౌజన్యంతో.. పెదకాకాని మండలం, నంబూరు గ్రామం, ఎస్టి కాలనీలో ఆదివారం జరిగిన సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం హాజరై మాట్లాడారు. వర్సిటీ దూర విద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు, వర్సిటీ సిబ్బంది కోడూరి కనకరాజు, ఎన్ కోటేశ్వరరావు, బి రత్తయ్య, వాసు, చారి, శ్రీను, మేక ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభువు ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికి ఉండాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రభువు ఆశీస్సులు, కృపతో ప్రజలం దరూ సుఖసంతోషాలతో ఉండాల ని, చంద్రబాబు పుట్టిన రోజు నాడే ఈస్టర్ పండుగ రావడం శుభకరమని, ఈ శుభదినాన్ని ప్రజ లందరూ సంతోషంగా జరుపుకోవాలని శాస నసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఈస్టర్ పండుగ సంద ర్భంగా ఆదివారం నాడు పట్టణంలో ని శాంతినిలయంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గని దైవజనుల ఆశీ ర్వాదం తీసుకున్నారు. పవిత్రదిన మైన ఈస్టర్ నాడు, రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడి జన్మ దినం జరగడం ఎంతో సంతోషంగా ఉందన్న ఆయన సకల జనుల హి తం, సంతోషం కోసం పాటుపడే నా యకుడు చంద్రబాబు నాయుడికి క్రైస్త వ సమాజం ఎల్లవేళలా అండగా నిలవాల న్నారు. ఈ సందర్భంగా పాస్టర్ నందమూరి క్రిస్టోఫర్ చంద్ర బాబు జన్మదినాన్ని పురస్క రించు కొని ఆయన పేరిట ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్ర మంలో నాయకులు నెల్లూ రి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, ఇనగంటి జగదీష్, కొండా వీరయ్య, వీర రెడ్డి, పిల్లి కోటి తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణలను రద్దు చేయాలని భారీ ర్యాలీ

ముస్లిములకు టిడిపి ద్రోహం : మాజీ మంత్రి విడదల

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా నిరం కుశ వైఖరితో తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును తక్షణమే రద్దుచేసి ముస్లింల హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తు పట్టణంలో ఆదివారం భారీ ర్యాలీ నిర్వ హించారు. అంజు మన్-ఎ-ఇ స్లామియా ఆధ్వర్యంలో వివిధ పార్టీలు, ప్ర జా సంఘాల నాయకులతో కలిసి పట్టణంలోని కళామందిర్ సెంటర్ మక్కా మసీదు వద్ద నుండి చౌత్రాసెంటర్, ఎన్‌ఆర్టీ సెంటర్, అడ్డరోడ్డు సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యా లయం వరకూ వేలాది మంది ముస్లింలు ర్యాలీ చేశారు. జాతీయ జెండాలు, ప్లకార్డులు, నల్లబ్యాడ్జీలతో ర్యాలీలో కదం తొక్కారు. అనంతరం తహశీల్దార్ మహమ్మద్ హుస్సేను వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకమైన చట్టాలను రూ పొందించటం శోచనీయమన్నారు. వక్ఫ్ చట్టానికి వివాదా స్పద సవరణలు చేయటం ముస్లిం సమాజానికి తీరని అ న్యాయం చేయటమేనని ఆవేదన వ్యక్తం చేశారు. వందల ఏళ్ళుగా నిర్వహించుకుంటున్న మసీదులు, మదరసాలు, ఖబరస్తాన్లపై కొత్త చట్టం కారణంగా ముస్లింలు హక్కులు కోల్పేయే ప్రమాదం ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిరం కుశ వైఖరిని మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించి దేశ సమైక్యతను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎం.రాధాకష్ణ, సీపీఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, సీపీఐ కార్యదర్శి బాబూరావు, మాలమహానాడు నాయకుడు సీహెచ్ సుబ్బారావు, అంజుమన్ అధ్య క్ష కార్యదర్శులు షేక్ జాన్సీర్, హామద్ పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీలో పాల్గొన్న ముస్లిములు

ముస్లిములకు టిడిపి ద్రోహం : మాజీ మంత్రి విడదల

ముస్లింలకు తెలుగుదేశం పార్టీ తీరని ద్రో హం చేసిందని మాజీ మంత్రి విడుదల రజని ఆదివారం నాడు ఆగ్రహించారు. కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా చిలకలూరిపేటలో కళామందిర్ సెంటర్ నుంచి అంజుమన్ -ఎ- ఇస్లామియా కమిటీ, ముస్లిం మైనార్టీలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విడదల రజిని పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ముస్లింల చేత ఓట్లు వేయించుకుని వెన్ను పోటు పొడిచిం దన్నారు. వక్ఫ్ సవరణ చట్టంపై తెలుగుదేశం పార్టీ దొంగ నాటకాలు ఆడుతుందని ఆగ్రహించారు. నిజంగా తెలుగు దేశం పార్టీకి ముస్లింల పైన ప్రేమ ఉంటే సవరణ చట్టం పైన సుప్రీం కోర్టును ఆశ్రయించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థిని, ఆమె తల్లిదండ్రులను అభినందిస్తున్న ఎమ్మెల్యే

విద్యార్థినికి బహుమతి ప్రదానం

ప్రజాశక్తి-ఈపూరు

ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్ చదువుతున్న బొమ్మ రాజు పల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని షేక్ వర్షిని ఎంపీసీ గ్రూపులో 945 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం సాధించిందని ప్రిన్సిపాల్ ఇ. సునీల్ తెలిపారు. విద్యార్థిని అభినందిస్తూ ప్రభుత్వ విప్ జీవి ఆంజనేయులు నగదు బహుమతి, షీల్డ్‌ను అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ కళా శాలలో చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రభుత్వ చీఫ్ జీవి ఆంజనేయులు వినుకొండలో అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనం గా సన్మానించారు.ఈ సందర్భంగా విద్యార్థిని షేక్ వర్షినిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

కూలింగ్ మినరల్ వాటర్ ట్యాంకు ప్రారంభిస్తున్న డిసీఎం, డిఎస్పీ

రైల్వే స్టేషన్లో కూలింగ్ మినరల్ వాటర్ ట్యాంకు ఏర్పాటు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

వేసవి దృష్ట్యా ప్రయాణికుల సౌరర్యార్థం మాచర్ల రైల్వే స్టేషన్‌లో ఆదివారం కూలింగ్ మినరల్‌వాటర్‌ను ఏర్పాటు చేశారు. ఎన్జీవో కొట్టు శ్రీనివాసరావు సహకారంతో ఏర్పాటు చేసిన కూలింగ్ మినరల్‌వాటర్ ట్యాంకును డిసీఎం కమలాకర్ బాబు గురజాల డిఎస్పీ ప్రభాకరరావుతో కలసి ప్రారంభించా రు. ప్రయాణికులకు తాగునీరు ఇబ్బంది లేకుండా చూడటానికి ఈ ఏర్పాటు చేసినట్లు కమలాకర్‌బాబు తెలిపారు. అనంతరం ప్రయాణికుల భద్రతపై డిఎస్పీ, సీఐలతో చర్చించారు. కార్య క్రమంలో పట్టణ సిఐ ప్రభాకరరావు, రూరల్ సిఐ నఫీజ్ బాషా, స్టేషన్ మాస్టర్ బికెనాయక్, టికెట్ చెకింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

లూథరన్ చర్చిలో క్రీస్తు సందేశాన్ని వినిపిస్తున్న పాస్టర్

ఘనంగా ఈస్టర్ వేడుకలు

ప్రజాశక్తి - మాచర్ల :

ఏసు క్రీస్తు పునరుత్థానం చేసిన మహోన్నత రోజు ఈస్టర్ అని, క్రైస్తవులు పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా పునీతులు కావాలని క్రైస్తవ మత పెద్దలు ఉద్బోధించారు. పట్టణ, మండల పరిధిలోని అన్ని చర్చిలలో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనం గా నిర్వహించారు. చర్చిలలో మత పెద్దలు ప్రత్యేక ఈస్టర్ ప్రార్థనలు, ఆరాధనలు నిర్వహించారు. క్రీస్తు సందేశాన్ని భక్తుల కు అందించారు. శుభ శుక్రవారం రోజున శిలువ మరణమును అనుభవించి, మూడవ దినమున పునరుత్థానము అయ్యారని తెలిపారు. ప్రభువు చూపిన మార్గంలో ప్రేమ, శాంతి, సహ నంతో అన్ని వర్గాలు జీవించాలని సూచించారు.

ప్రముఖ రంగస్థల నటులు

బత్తినేని లక్ష్మయ్యకు కందుకూరి విశిష్ట పురస్కారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి:

సత్తెనపల్లికి చెందిన ప్రముఖ రంగస్థలం నటులు, ఉషోదయ కళాపరిషత్ సభ్యులు బత్తినేని లక్ష్మయ్యకు రాష్ట్ర ప్రభుత్వ జిల్లా స్థాయి ప్రతిష్టాత్మకమైన కందు కూరి విశిష్ట పురస్కారం లభిం చింది. ఈ పురస్కారం ఇటీవల విజయ వాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆయనను ఘనంగా సత్కరించి రూ.10వేలు, అవార్డు ను అందజేశారు. ఈ సంద ర్భాన్ని పురస్కరించుకొని ఉషోదయ కళాపరిషత్ సత్తెనపల్లి వారి ఆధ్వ ర్యంలో శనివారం రాత్రి స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవార్డు గ్రహీత లక్ష్మయ్యకు ఘన సన్మా నం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్య క్రమానికి అధ్యక్షత వహించిన పరిషత్ అధ్యక్షులు, రంగ స్థలం నటులు, దర్శకులు, రచయిత, ప్రముఖ న్యాయవాది పిన్నమ నేని పాములయ్య మాట్లాడుతూ కళాకారునికి సృజ నాత్మకతతో పాటు మానవతా దృక్పథం ఉన్నప్పుడే పరిపూర్ణ మైన కళాకారుడు అవుతాడని అన్నారు. లక్ష్మయ్యను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి జిల్లాస్థాయి కందుకూరి విశిష్ట పురస్కా రం లభించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. సభలో పాల్గొన్న స్థానిక కళాకారులు, కళాభిమానులు, కళా సంస్థల సభ్యులు ఈ సందర్భంగా లక్ష్మయ్య నటనను, ఆయన పోషించిన పాత్రలను, వారి జనరంజన నటనను కొనియా డారు. అవార్డు గ్రహీత లక్ష్మయ్యను అభినందించిన వారిలో ముసునూరి శేఖర్‌బాబు, ప్రత్తిగుడుపు సత్యనారాయణ రాజు, సింగర్‌ప్రసాద్, పిల్లుట్ల రామాంజనేయులు, కాటు మాల దావీదు, రామకోటయ్య, కాటుమాల నాగేశ్వర రావు, కల్లూరి నాగ బ్రహ్మాచారి, కె.శ్రీనివాసరావు, ప్రేమ్ కుమార్, ఇవి ప్రసాద్,దారా బ్రదర్స్, శిఖా ఆధాం, అనుపమ్ కేర్, గొట్టం ఆంజనేయులు ఉన్నారు.

లక్ష్మయ్యను సన్మానిస్తున్న సత్తెనపల్లి ఉషోదయ కళాపరిషత్ సభ్యులు

32వ రోజుకు మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-పల్నాడు

జిల్లా ఆప్కాస్‌లో ఉన్న తమను బదిలీ కార్మికుల మంటూ తమపై వేధింపులకు పాల్పడడం ఏ మాత్రం తగ దని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఆవేదన చెందు తున్నారు. గత ఆరేళ్ళుగా మున్సిపల్ పారిశుధ్య విభాగంలో పని చేస్తున్నా మని అయినప్పటికీ ప్రతి నెల 10 నుండి 15 రోజులకు మాత్రమే వేతనాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐ టియు ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన నిరసన దీక్షలు ఆది వారానికి 32 రోజులకు చేరుకున్నాయి. దీక్షలకు సంఘీ భా వం తెలిపిన యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమరా రపు సాల్మన్ మాట్లాడుతూ తమకు న్యాయం చేయాలని కార్మికులు 32 రోజులుగా పోరాటం చేస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. కార్మికులు న్యాయంగా తమకు రావలసిన వేతనాలను సక్ర మంగా ఇవ్వాలని మాత్రమే అడుగుతున్నారని దీనికై పోరా టం చేయాల్సిన రావటం అధికారులు, ప్రజా ప్రతి నిధులు, ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. ఆప్కాస్‌లో పేర్లు నమోదు అయితే బదిలీ కార్మికులను ఎలా అంటారని ప్రశ్నించారు. ఆప్కాస్‌లో ఉన్న మిగిలిన కార్మి కులు మొత్తం రూ 21 వేలు వేతనం తీసుకుంటున్నారని వారితో పాటు పని చేస్తున్నప్పటికీ సమాన పనికి సమాన వేతనం ఎందు కివ్వరని ప్రశ్నించారు. కార్మికులు పాల్గొన్నారు.

అవయవ దానాలపై అపోహలు వీడండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చనిపోయిన తర్వాత మట్టిలో కలిసిపోయే నేత్రా లను, అవయవాలను శరీ రాన్ని దానం చేయడం పట్ల అపోహలు వీడి ప్రజలు చైతన్యవంతంగా ముందు కు రావాలని అమ్మ నేత్ర అవ యవ శరీరదాన ప్రోత్సాహ కుల సంఘం పల్నాడు జిల్లా కోఆర్డినేటర్ సంద్ర పాటి చలపతిరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం అనా రోగ్యంతో మృతి చెందిన శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామానికి చెందిన పారా హనుమాయమ్మ కుటుంబ సభ్యు లను ఒప్పించి నేత్రదానం చేయించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ కళ్ళు, గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ, లీవర్, జీర్ణ వ్యవస్థలోని పాంక్రి యాస్, పేగులు దానం చేయవచ్చున్నారు. రెండు నుండి 90 ఏళ్ల లోపు వయసు లోపు వారు సహజ మరణం పొందితే వారి నుండి నేత్రాల ను సేకరించవచ్చున్నారు. మృతుల శరీరాన్ని ఫ్రీజర్‌లో భద్ర పరిస్తే 15గంటల లోపు నేత్రాలను (కార్నియా) సేకరించి చూపు లేని వారికి ఆపరేషన్ ద్వారా చూపు కల్పించడం జరుగుతుందన్నారు. నేత్రదానం చేసేందుకు ముందుకు వచ్చిన హనుమాయమ్మ కుటుంబ సభ్యులు పిచ్చయ్య, వీరాంజనేయులు, మల్లీశ్వరి, సామ్రాజ్యంకు తమ సంఘం తరపు నుంచి కృతజ్ఞతలు తెలిపారు.

హనుమాయమ్మ (ఫైల్)

ఘనంగా ఈస్టర్ పర్వదిన వేడుకలు

ప్రజాశక్తి - తెనాలి

ఈస్టర్ పర్వదిన వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈస్టర్ వేడుకలలో భాగంగా పితరుల సమాధులను అందంగా అలంకరించారు. విద్యుత్ దీపాలు, రంగులు, పూలతో సమాధుల తోటను ముస్తాబు చేశారు. ఆదివారం వేకువజామున సమాధులతోటకు చేరుకొని వారి వారి పితరుల సమాధులకు నివాళులర్పించారు. అదేవిధంగా సంఘ కాపరుల ఆధ్వర్యంలో భక్తులు ర్యాలీగా సమాధుల తోటకు చేరుకొని ప్రార్ధనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు శుభ శుక్రవారం సిలువ వేయబడి, శనివారం సమాధి చేయబడి, ఆదివారం మఅత్యుంజయుడుగా లేస్తాడని క్రైస్తవుల నమ్మకం. అదే ప్రకారం మఅతి చెందిన ప్రతి ఒక్కరూ లేస్తారన్న నిరీక్షణ క్రైస్తవుల విశ్వాసం. రూరల్ గ్రామం కొలకలూరులో సమాధుల తోట అలంకరణ అత్యంత శోభాయమానంగా జరుగుతుంది. క్రైస్తవులు ఆచరించే పండుగలలో ప్రధానమైనది ఈస్టర్. దీన్ని దఅష్టిలో వేరువేరు ప్రాంతాలలో ఉంటున్నప్పటికీ కుటుంబ సభ్యులంతా ఈస్టర్ రోజున కలుస్తారు. దీంతో గ్రామాలలో సందడి వాతావరణం ఉంటుంది. అదేవిధంగా చెంచుపేట ఆర్.సి.యం చర్చిలో

తెనాలి చెంచుపేటలోని ఆర్‌సీఎం చర్చిలో ఈస్టర్ ప్రార్థనలు , పెనుమాకలో జరిగిన ప్రార్థనరల్లో పాల్గొన్న ప్రజలు

ఫాదర్ స్లీవా, ఫాదర్ విజయకుమార్, ఫాదర్ జయపాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరాధనలు జరిగాయి. సమీప గ్రామాల నుంచి ప్రార్ధనలలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

పెనుమాకలోని చర్చిలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పండుగ జరుపుకున్నారు. పాస్టర్ మాట్లాడుతూ సత్యం పట్ల విశ్వాసానికి ఉన్న శక్తిని తెలిపిన మహిమాన్వితమైన రోజు ఈస్టర్ అని తెలిపారు. అందరి హృదయాల్లో శాంతి, ఆనందాలు నిండాల ఆకాంక్షించారు. నారా చంద్రబాబునాయుడు జన్మదినోత్సవం సందర్భంగా, పెనుమాక గ్రామ ఆర్‌సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. తాడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్లి.శేషు,గ్రామ అధ్యక్షులు పాలెపు వీరేంద్రనాథ్ (బాబి), టిడిపి మండల కార్యదర్శి కొల్లి శేషు, గ్రామ అధ్యక్షుడు పాలెపు వీరేంద్రనాథ్, డోలా కళ్యాణ్, పఠాన్ జానీ ఖాన్, బిజకాటయ్య, బి.నాగరాజు, తెనాలి కోటేశ్వరరావు, కొల్లి నాగార్జున, పఠాన్ నాగుల్ మీరా ఖాన్, బి. ప్రభాకర్, గుండాల రామారావు మరియు సంఘస్థులు,సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ప్రకాష్ నగర్‌లో భగత్ సింగ్ లైబ్రరీ స్టడీ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్నంలోని ప్రకాష్ నగర్ సెంటర్లో నూతనంగా భగత్ సింగ్ లైబ్రరీ మరియు స్టడీ సెంటర్ ను జన విజ్ఞాన వేదిక నాయకులు, విశ్రాంత సైనిక ఉద్యోగి గోపాలు సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగాప్రోగ్రెస్సివ్ డాక్టర్స్ లీగ్ మెంబెర్ డాక్టర్ సురేష్ మాట్లాడుతూ యువకుల్లో శాస్త్రీ ఆలోచనలు పెంపొందించడానికి లైబ్రరీ ఉపయుక్తంగా ఉంటుందని ఆకాంక్షించారు. జన విజ్ఞాన వేది క నాయకులు గోపాలం సాంబశివరావు మాట్లాడుతూ పిల్లలు ఆలోచించాలని, ప్రతిదాన్ని ప్రశ్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ మరియు స్టడీ సెంటర్ నిర్వాహకులు, ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ బూరగ శ్రీనివాసరావులైబ్రరీ యొక్క ముఖ్య ఉద్దేశం గురించి కార్యక్రమానికి హాజరైన పిల్లలకు, పెద్దలకు తెలిపారు. కార్యక్రమంలో దర్శి చిన్న దుర్గారావు పాల్గొన్నారు..

ఆహ్వానపత్రాలను ఆవిష్కరిస్తున్న పెదరత్తయ్య, తదితరులు

10న పాలపర్రు హైస్కూల్ వజ్రోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

పెదనందిపాడు మండలం, పాలపర్రు శ్రీనరసింహ గవర్నమెంట్ హైస్కూల్ డైమండ్ జూబ్లీ వేడుకలు మే 10వ తేదీ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య తెలిపారు. ఆదివారం గుంటూరు, కాటన్ అసోసియేషన్ హాల్లో కార్యాక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రాలను పెదరత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950లో ముద్దన చెంచయ్య సంస్కృత పాఠశాలగా ప్రారంభించారని, తర్వాత ప్రభుత్వ పాఠశాలగా మారిన తరువాత వేలాదిమంది విద్యాభ్యాసం చేసి దేశ విదేశాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని చెప్పారు. పూర్వ విద్యార్థులందరూ పాఠశాల వజ్రోత్సవాలను నిర్వహించుకోవడానికి, పాఠశాల పూర్వవృద్ధికి చేయూతను అందించడానికి ముందుకు రావడం అభినందనీయమని చెప్పారు. కమిటీ నాయకులు డాక్టర్ చిట్టినేని శివకోటేశ్వరరావు మాట్లాడుతూ పూర్వ ఉపాధ్యాయులను సత్కరించుకోవడంతో పాటు వివిధ అంశాలలో పోటీలు, క్రీడలు, సాంస్కఅతిక అంశాలు తదితర కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ పూర్వ అధ్యక్షులు, కార్యదర్శి మణికుమార్, బండ్లమూడి మధుసూదన్‌రావు, దుద్దెంపూడి సత్యనారాయణ, పెద్ది మల్లికార్జునరావు పాల్గొన్నారు.

రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ బసవరావుకు సత్కారం...

ప్రజాశక్తి - మంగళగిరి

ఇటీవల కర్నూలు రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా నియమితులైన పట్టణానికి చెందిన ఉడతా వెంకట బసవరావును ఆదివారం ఆయన నివాసంలో స్థానిక ఆధ్యాత్మిక, ధార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ వెంకట బసవరావు దంపతులను ఆయా సంఘాల ప్రతినిధులు శాలువాలతో సత్కరించి, బొకేలను అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకట బసవరావు యూనివర్సిటీకి వైస్ ఛాన్సర్ గా నియమితు లవ్వడం పద్మశాలియ సామాజిక వర్గాలకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. వీసీగా బసవరావు సారధ్యంలో యూనివర్సిటీ పరిధిలో విద్యా ప్రమాణాలు పెరిగి, యూనివర్సిటీ మరింత అభివఅద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్ల భక్త బృందం కమిటీ ట్రస్ట్ వ్యవస్థాపకులు పణిదపు శ్రీనివాసరావు, పద్మశాలీయ శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథ చప్టాల బృందం కమిటీ మేస్త్రి నందం శ్రీనివాసరావు, శ్రీ ప్రపత్తి ఆంజనేయస్వామి అన్న సమారాధన ట్రస్టు అధ్యక్షులు పారేపల్లి దుర్గాప్రసాద్, శ్రీ భావన ఋషి సేవా సమితి కోశాధికారి పణిదపు వీరాస్వామి, ఆయా సంస్థల ప్రతినిధులు దామర్ల వీరప్రసాద్, ఉమ్మిలేటి శివరామ్ ప్రసాద్, పంచల రామచంద్రరావు, అలూగురి రాజశేఖర్, జంజనం వీరాస్వామి, నందం బుజ్జి, మద్రివాడ రాజశేఖర్, బల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైస్ ఛాన్సర్ బసవరావును సత్కరిస్తున్న నాయకులు

కేన్సర్ బాధితురాలికి శాలివాహన సంఘం ఆర్థిక సాయం

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు జిల్లా మోతడకలో కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న కొల్లిపాక స్వాతికి ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం భాస్కర్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం అందచేశారు. గుంటూరు జిల్లా కమిటీ తరపున రూ.7వేలు, ఆకారపు శ్రీనివాస్ రూ.10వేలు, దండు లక్ష్మీ ప్రసన్న రూ.5వేలు, చేపర్తి లక్ష్మీదుర్గ రూ.5వేలు మొత్తం రూ.27వేలు స్వాతికి అందచేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇందుర్తి శివన్నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.అంకమ్మరావు, జిల్లా యువజన అధ్యక్షులు మామిళ్ళపల్లి సుబ్బారావు, గుంటూరు నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎనగందుల పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి నగదు అందచేస్తున్న సంఘం నాయకులు

ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి- తాడేపల్లి

ఆక్వా డెవిల్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమావేశంలో అసోసియేషన్ లైఫ్ ఛైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు అసోసియేషన్‌కు నూతన కార్యవర్గాన్ని నియమించారు. అధ్యక్షులుగా లింగిపిల్లి రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా గోపాళం సాంబశివరావు, కార్యదర్శిగా యార్లగడ్డ వెంకట రమేష్ కుమార్, సహాయ కార్యదర్శులుగా అమ్మిరెడ్డి రామిరెడ్డి, గుండు జనార్ధనరావు, కోశాధికారిగా కొల్లిపర వెంకట రామయ్య, కమిటీ సభ్యులుగా విశ్వనాథపల్లి సురేష్ కుమార్, కె.సాంబశివరాజు, పులిపాటి శ్రీనివాసరావు, యు.వెంకటరెడ్డి, వి.రామచంద్రరావు, వై.శ్రీనివాసరావు, పి.నాగేశ్వరరావు, యస్.హరిబాబు, ఎ.వేంకటేశ్వరరాజు, కె. సాంబయ్య, ఆశీర్వాదం, గపూర్ , ఎమ్.సాంబిరెడ్డిలను నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లింగిపిల్లి రామకఅష్ణ మాట్లాడుతూ శ్రీ గోకరాజు గంగరాజు అప్పగించిన భాద్యతలు కమిటీ వారందరి మరియు అసోసియేషన్ సభ్యులు సహాయ సహకారాలతో విజయవంతముగా భాద్యతగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ అవకాశమిచ్చిన శ్రీగోకరాజు గంగరాజుకి, అసోసియేషన్ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

వినికిడి లోపాన్ని సరైన పద్ధతిలో మెరుగుపరుచుకోవాలి

ప్రజాశక్తి- గుంటూరు

పెద్ద వారిలో సహజంగా వినికిడి లోపం ఏర్పడుతుందని, హియరింగ్ ఎయిడ్స్ వాడటానికి సిగ్గుపడకూడదని ప్రముఖ ఈఎన్ టి వైద్యులు, ప్రొఫెసర్ కె. రవి అన్నారు. వినికిడి సమస్య వల్ల తాము, తమ కుటుంబ సభ్యులు, ఇతరులు పడే ఇబ్బందులను అర్థం చేసుకోవాలని అన్నారు.అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో 'వినికిడి లోపం, చెవి, ముక్కు, గొంతు వ్యాధులపై జరిగిన ఆరోగ్య సభకు అనవేమా ట్రస్ట్ అధ్యక్షులు చల్లా అంజిరెడ్డి అధ్యక్షత వహించారు. విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజి ఈఎన్‌టి విభాగాధిపతి ప్రొఫెసర్ రవి మాట్లాడుతూ చెవిలో గుబిలి గెడ్డ కట్టడం, వినికిడికి సంబంధించిన చెవి నరాలు దెబ్బతినటం, మిడిల్ ఇయర్‌లో వినికిడి యంత్రాంగం దెబ్బతినటం, అంతర్గత చెవిలో లోపాలు ఏర్పడటం, కొన్ని గొంతు వ్యాధులు వినికిడి లోపానికి కారణం అవుతాయన్నారు. వినికిడి లోపం ఉన్నపుడు వెంటనే ఈఎన్‌టి స్పెషలిస్ట్‌ని సంప్రదించాలన్నారు. ఆడియో గ్రామ్ ద్వారా వినికిడికి సంబంధించిన పరీక్షలు చేస్తారని, వినికిడిని సరిదిద్దటానికి హియరింగ్ ఎయిడ్స్ ఇస్తారన్నారు. ఈవినికిడి మిషన్ల ఖరీదు ఎక్కువగానే ఉంటుందని, వాటిని తయారు చేసే కంపెనీలు ధరలు పెంచేయడం వల్ల మధ్యతరగతి వారు కూడా మిషన్లు కొనుగోలు చేయడంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వృద్ధాప్యంలో ఈఎన్‌టి సమస్యలు ఎక్కువగా వస్తాయని, చెవిలో హెూరు, తల తిరగటం, ముక్కు వెంట రక్తం కారటం, వాయిస్ లో మార్పు తదితరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. స్వర పేటికకి ఇన్ఫెక్షన్ వచ్చి వాపు కలగటం వల్ల గొంతు బొంగురు పోవడం మాట్లాడలేరన్నారు. థైరాయిడ్ లాంటి వ్యాధుల వల్ల గొంతు బొంగురు పోతుందని, గొంతులో మార్పు వచ్చినప్పుడు డాక్టర్‌కి చూపించుకోవడం అవసరమన్నారు. వఅద్ధాప్యంలో వ్యాధినిరోధకశక్తి తగ్గుతుందని, దాంతో తరచుగా ఇన్ఫెక్షన్లు వస్తుంటాయని, అందువలన చలికి గురికావడం, వర్షంలో తడవటం, దుమ్మూ, ధూళిలో తిరగటం లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ఆరోగ్యకర పరిసరాలలో నివసించాలన్నారు. చెవి, ముక్కు, గొంతు వ్యాధులు, సమస్యల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం డాక్టర్ రవిని సంస్థ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, సీనియర్ సభ్యులు దాసరి జాకబ్, సూర్యదేవర రవికుమార్, చలమారెడ్డి, బసవగుప్త తదితరులు ప్రసంగించారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ రవి

138 రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఎ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు ఆదివారం నాటికి 138 రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఎస్కె సుభాని, టి దుర్గా భవాని, వై రమాదేవి, ఎస్.కె ఇమాంబి, కె అగ్గయ్య కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు టి సరిత శ్రీవిద్య, కూరపాటి స్టీవెన్, కె.ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి విన్నాడు ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మికులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.నాగేశ్వరరావు, ఎస్.కె.బాషా, ఎం.ఆశీర్వాదం, డి. నాగేశ్వరరావు, ఎం.సాంబశివరావు, వై.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి కూటమి ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యత

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు అన్నారు. సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అభినందన సభ ఆదివారం మార్కెట్ యార్డ్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవసాయ శాఖను నిర్వీర్యం చేసిందని అన్నారు. పంటలు పండిన గిట్టుబాటు ధర లేక రైతులు ఆనందంగా లేరని మంత్రి వెల్లడించారు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి వాటిని రైతు బజార్ల ద్వారా విక్రయిస్తామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీలను బలోపేతం చేస్తామని నియోజకవర్గంలో మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఆలోచిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో రైతు బజార్లలో ఆధునికరిస్తున్నట్లు చెప్పారు. టిడిపి నాయకులు కార్యకర్తలుపై తప్పుడు కేసులు పెట్టిన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. తప్పు చేసిన వారిని వదిలేది లేదని అలాగని కక్ష సాధింపు చర్యలు చేపట్టమని పేర్కొన్నారు. యార్డు పాలకవర్గ సభ్యులు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. నర్సాపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకష్ణదేవరాయలు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ ద్వారా లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని అలాగే మార్కెట్ యార్డ్ లో కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

గుడిపూడిలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు నాయుడు తదితరులు

నర్సాపేట పార్లమెంట్ పరిధిలో 12 వ్యవసాయ మార్కెట్లు ఉన్నాయని ప్రతి మార్కెట్ కమిటీకి కోటి రూపాయలు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ముందుగా సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామ సచివాలయం, రైత భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం, డంపింగ్ యార్డ్, సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. మంత్రికి గుడిపూడి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. నందిగామ అడ్డరోడ్డు నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సత్తెనపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని తాలూకా సెంటర్లో ఏర్పాటు చేసిన కోడెల శివప్రసాదరావు విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జునరావు జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు, మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ కే శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళీ టిడిపి మండల అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు, టిడిపి నాయకులు, లగడపాటి గజానన గద్దె అప్పారావు పాల్గొన్నారు.

చాయ్ హౌస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

యువత స్వయం ఉపాధి వేటలో ముందుండాలి

ప్రజాశక్తి - మాచర్ల:

నియోజకవర్గ యువత స్వయం ఉపాధి వేటలో ముందుండాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. ఆదివారం 8వ వార్డు, రోప్ లైన్‌లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దిగపు చిన వెంకట్రామి రెడ్డి తనయుడు రాజారెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాపీ అవర్స్ చాయ్ హౌస్, టిఫిన్ సెంటర్‌ను ఎమ్మెల్యే జూలకంటి ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొని, కేక్ కట్ చేసి, నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జూలకంటి అక్కిరెడ్డి, మద్దిగపు బుల్లి రెడ్డి, జూలకంటి చిరంజీవి రెడ్డి, జున్నా శ్రీనివాస్ రెడ్డి, ఎనుముల కేశవరెడ్డి, బోయ గోపిరెడ్డి , మద్దిగపు పెద్ద వెంకటరామిరెడ్డి, బండ్ల బ్రహ్మం, కామినేని వీరాంజనేయులు, వజ్రం నాయక్, మాజీ కౌన్సిలర్ల మంజుల. వెంకటేశ్వర్లు(చిన్నోడు) రెడ్యా నాయక్ కాంట్రాక్టర్, మంజుల అంజి, పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆచార్యుల చెరువును పరిశీలిస్తున్న అధికారులు

అక్రమంగా మట్టి తరలింపు

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు మండలం, ఉన్నవ గ్రామంలోని సర్వే నెంబర్ 281, ఆచార్యుల చెరువులో ఎటువంటి అనుమతులు లేకుండా, అక్రమంగా మట్టిని తవ్వి, తరలిస్తున్న మూడు జెసిబిలు, 18 ట్రాక్టర్లు పట్టుకొని సీజ్ చేశారు. గుంటూరు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్‌పి ఆదేశాల మేరకు అధికారులు, యడ్లపాడు మండల రెవెన్యూ, నర్సరావు పేట మైన్స్ అండ్ జియాలజి అధికారులు కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. యడ్లపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ దాడులలో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శివాజీ, జియాలజిస్ట్ అనిల్‌బాబు, అగ్రికల్చరల్ ఆఫీసర్ ఆదినారాయణ, మైన్స్ అండ్ జియాలజి అధికారిణి నాగిని పాల్గొన్నారు.

వైద్యశాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి

ఉప్పలపాడు ప్రభుత్వాసుపత్రిని ఎమ్మెల్యే పరిశీలన

ప్రజాశక్తి - వెల్దుర్తి:

వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామంలో ఉన్న ప్రస్తుత ప్రాథమిక వైద్యశాలను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం పరిశ్రీలించారు. హాస్పటల్ ప్రాంగణమంతా కలియతిరిగి, పాత భవనాల స్థానంలో నూతన భవనాలు నిర్మించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో జూలకంటి అక్కిరెడ్డి, జూలకంటి చిరంజీవి రెడ్డి, నర్రా గురువారెడ్డి వెల్దుర్తి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛను కోసం ఎదురుచూపులు..

దరఖాస్తు చేసుకోవడానికి లేని అవకాశం- తెరుచుకోని వెబ్ సైట్లు

కాలయాపన చేస్తున్న కూటమి ప్రభుత్వం

పెన్షన్ కోసం ఎదురు చూస్తున్న వ్యక్తి (ఫైల్)

కొత్త పెన్షన్ల గురించి సచివాలయంలో విచారిస్తున్న వృద్ధులు, మహిళలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణ, మండల నియోజకవర్గ స్థాయిలో కొత్తగా వృద్ధాప్య వితంతు, వికలాంగులు, ఇతరత్రా పింఛన్లు కోసం వేలాది మంది ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం దరఖాస్తు చేసుకునేందుకుఅవకాశం కల్పించక పోవడంతో పేద, సామాన్య వర్గాలకు చెందిన వారు అధికారుల చుట్టూ నిత్యం ప్రదక్షిణలు చేస్తు న్నారు. 2023 నవంబర్ తరు వాత వెబ్ సైట్ తెరుచుకోని కారణంగా ఈ పాట్లు తప్పడం లేదని పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో 38 వార్డులు ఉన్నాయి. సుమారుగా 50సంవత్సరాలు దాటిన బీసీలు కాకుండా గతంలో రెండు, మూడు వేలమందితో పాటు మండల స్థాయిలో ఉన్న 19 గ్రామా ల్లో సుమారు మరో రెండు, మూడు వేల మంది కలిపి మొత్తం నాలుగైదు వేల మంది దాకా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు కావస్తున్నా పింఛనుదారుల సమస్యలు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అరులైన వృద్ధులు, వికలాం గులు, వితంతువులు అనేక రకాల పింఛన్‌దారులతో పాటు కొత్తగా బిసిలు 50 సంవత్సరాలు దాటిన వారు ఎదురుగా చూస్తున్నారు. వెబ్‌సైట్ తెరుచుకోని కారణంగా కొత్తపెన్షన్లు మంజూరు సాధ్యం కావడం లేదని అధికారులు, సచివాలయ కార్యదర్శులు చెప్తున్నారు. దీనిపై అధికారులు సైతం స్పష్టత ఇవ్వలేక పోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో 2, 3 నెలల వ్యవధిలోనే కొత్త పెన్షన్లు మంజూరు అయ్యేవని చెబుతున్నారు. వివిధ కారణాలతో లబ్ధిదారులకు కోత పెట్టేవారు. వితంతు పింఛన్ల విషయంలో డేత్ సర్టిపికెట్ కోసం సచివాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా పట్టించు కోవటం లేదని అంటున్నారు. కూటమి ప్రభుత్వం కొత్త పెన్షన్లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

24న చేపట్టే ధర్నాను జయప్రదం చేయండి

తప్రజాశక్తి - క్రోసూరు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని ఈనెల 24వ తేదీ పల్నాడు కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని పల్నాడు భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి సిలార్ మసూద్ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం క్రోసూరు మండల భవన నిర్మాణ కార్మిక సం ఘం సమావేశం గాంధీ బొమ్మల సెంటర్ వద్ద కార్మికుల అడ్డాలో జరిగింది. ఈ సందర్భంగా ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని యూనియన్ నాయకులు కంభంపాటి మల్లికా ర్జున రావు బత్తుల కొండలు చిలక చిన్న యేసయ్య ఆవిష్క రించారు. ఈ సందర్భంగా సిలార్ మసూద్ మాట్లాడుతూ గత అయిదేళ్లుగా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథ కాలు అందక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారనీ, ఎన్నికలకు ముందు చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ ప్రకారం 1214 మెమోను రద్దుచేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈనెల 24వ తేదీన పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద ఉదయం 10 గంటలకు చేపట్టే ధర్నా కార్యక్రమంలో క్రోసూరు మండలంలోని భవన నిర్మాణ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాసరావు ఏపూరి నరసింహారావు షేక్ చిన్నకరిముల్లా సిహెచ్ నాగేశ్వరరావు పి వెంకటేశ్వరరావు ఖమ్మంపాటి కొండలరావు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

మే 15 నుంచి నాలుగు రోజుల పాటు తిరుపతిలో జరగనున్న ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను విజయ వంతం చేయాలని ఆ సంఘం నియోజకవర్గ కార్యదర్శి నర్ర రంగస్వామి కోరారు. స్థానిక సిపిఐ కొమెరా వీరాస్వామి భవన్ లో ఆదివారం మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ టౌన్ సెక్రటరీ మిద్దె పోగు బాబురావు, నర్రా రంగస్వామి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతత్వంలో జరుగుతున్న నియంతత్వ కార్పొరేట్ విధానాలతో యువతకు తీరని నష్టం జరుగుతుం దన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్ లలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, 2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, ఎన్నికల సంస్కరణలను తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి,ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు చేపట్టిన మహాసభల విజయవంతానికి యువత, అన్ని కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, ప్రజలు భారీగా తరలిరావాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు తుమ్మ సంజీవ్, వెనగంటి రాము, కొణనపర్తి బ్రహ్మచారి, మాచర్ల కుమార్, పి ప్రదీప్, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అగ్నిమాపక వారోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఈసందర్భంగా అగ్నిమాపక కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్తెనపల్లి అగ్నిమాపక కేంద్ర అధికారి ఎంవి సుబ్బారావు మాట్లాడుతూ అగ్ని ప్రమాదం సంభవించి నప్పుడు వెంటనే అగ్నిమాపకకేంద్రానికి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఫైర్ ఇంజన్ వచ్చేలోపు వీలైనంత వరకు మంటలను నియంత్రించేందుకు నీటిని చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లీడింగ్ ఫైర్ మాన్ ఎస్కే గౌస్ డ్రైవర్ ఆపరేటర్ డి విజయభాస్కర్ రెడ్డి ఫైర్ మాన్లు వై.మహేంద్రరెడ్డి ఎం.రమణ నాయక్ పి.గోవిందు బి. నాగేశ్వరావు హోంగార్డులు షేక్ సుభాని షేక్ బాబ్జి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి రూ.2 లక్షల విలువైన సామాగ్రి అందజేత

ప్రజాశక్తి- తాడేపల్లి

రోటరీ క్లబ్ తాడేపల్లి ఆధ్వర్యంలో సీతానగరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెండు లక్షల రూపాయలు విలువైన ఫ్రిజ్లు, సోఫాలు, కుర్చీలు ఆదివారం అందజేశారు. అనంతరం రోటరీ క్లబ్ సర్వీస్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ జన్న రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్(3150) కే శరత్ చౌదరి మాట్లాడుతూ ప్రతిరోజు వందమందికి పైగా రోగులు వచ్చే తాడేపల్లి ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలకు కంప్యూటర్ మిషన్, రెండు ఐరన్ బీరువాలు, ఏసీ మిషన్,వాటర్ కూలర్,25 ప్లాస్టిక్ కుర్చీలు,3 ఐరన్ సోఫా చైర్స్ను అందజేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు రోటరీ చేస్తుందని అన్నారు. రోటరీ క్లబ్ తాడేపల్లి అధ్యక్ష కార్యదర్శులు రావూరి రమేష్ బాబు, సెక్రటరీ సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే ఇంద్రానగర్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి కుంచనపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి లక్షల రూపాయల సామాగ్రిని అందజేశామని అన్నారు. అలాగే ఇప్పుడు తాడేపల్లి సీతానగరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి అందించామని అన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. సర్వీస్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ జొన్న రాజేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో సర్వీస్ ప్రాజెక్టు చేపట్టి ముందుకు వెళుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ గవర్నర్ పి.శివా రంజని, అసిస్టెంట్. గవర్నర్ మాజీటి వంశీ కృష్ణ, మున్నంగి వివేకానంద రెడ్డి,చంద్ర ఓబులా రెడ్డి, ఉండేలా, పర్చూరు కిరణ్ కుమార్, కాట్రగడ్డ శివనారాయణగోపు నాగ రాజేష్,అరేగాకుటి రవీంద్ర రెడ్డి, కె.వి.చంద్ర శేఖర్ రెడ్డి, జొన్న కిషోర్, డి.వెంకట నరసింహం, కొండేపటి నరేంద్ర, కొత్తలంక అమరేంద్ర, రాచర్ల శ్రీనివాస్, బంతు అప్పి రెడ్డి, బుర్రముక్కు శ్రీరామి రెడ్డి,చొప్పర బుల్లి బాబు, తాడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శాంతి,డాక్టర్ అనూష, హెల్త్ సూపర్వైజర్ రమాదేవి, స్టాఫ్ నర్స్ ఉమాదేవి, రోటరీ క్లబ్ సభ్యులు రాజేష్, రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సామాగ్రి అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

రైల్వే గేట్‌లో పట్టాలు తప్పిన యంత్రం

ప్రజాశక్తి - దుగ్గిరాల

విజయవాడ నుండి గూడూరు వరకు నిర్మాణంలో ఉన్న మూడవ రైల్వే లైన్ పై ఆదివారం సాయంత్రం ప్యాకింగ్ మిషన్(పనిముట్లు పనిచేసే వారిని తీసుకెళ్లే యంత్రం) పట్టాలు తప్పినది. అయితే మూడో లైన్ ఇంకా పూర్తికానందున ఆర్వీఎన్ఎల్ కార్పొరేషన్ వారి ఆధీనంలోనే క్రొత్త రైల్వే లైన్ ఉన్నది. రైల్వే శాఖ వారికి అప్పగించలేదు. దీనితో ఈ రైల్వేలైన్ పై పనులు చేసే యంత్రాలు మాత్రమే తిరుగుతున్నాయి గానీ ప్రయాణికుల రైళ్లు గాని గూడ్స్ రైళ్లు కానీ తిరగటం లేదు. పట్టాలు తప్పిన యంత్రం సరిగ్గా చిలువూరు గేటు మధ్యలో పట్టాలు తప్పినది. దీనితో గేటును మూసివేశారు. రోడ్డుపై వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరికొద్ది గంటలలో క్రేన్ల సహాయంతో పట్టాలు తప్పిన యంత్రాన్ని తీసివేయను న్నట్లు తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై ప్రజలను చైతన్య పరచాలి..

ప్రజాశక్తి - మంగళగిరి

వేసవి కాలంలో జరిగే అగ్ని ప్రమాదాలను, వివిధ సందర్భాలలో జరిగే ప్రమాదాలను నివారించే చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంగళగిరి ఫైర్ స్టేషన్ అధికారి వై వెంకటేశ్వర్లు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలు భాగంగా ఆదివారం మంగళగిరి ఫైర్ స్టేషన్ ఆవరణలో వివిధ రకాలుగా ప్రమాదాలు నివారించే చర్యలను వివరించారు. అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు చైతన్యం ఎక్కువగా ఉండాలని అన్నారు. కాలేజీ, స్కూల్స్, వివిధ భవనాల్లో జరిగే ప్రమాదాలను నివారించడానికి వారికి అవగాహన ఉండాలని అన్నారు. అనంతరం మంగళగిరి ఫైర్ స్టేషన్ లో అనేక రకాల విన్యాసాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి ఫైర్ స్టేషన్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

మంగళగిరి ఫైర్ స్టేషన్ లో జరిగిన అగ్నిమాపక వారోత్సవాల్లో విన్యాసాలు

ఐసిడిఎస్ సెక్టార్ వన్ పరిధిలో పౌష్టికాహార పక్షోత్సవాలు

ప్రజాశక్తి - తెనాలి

పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సెక్టార్ ఒన్ 14వ వార్డు చినరావూరు తోట అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులకు వెయ్యి రోజుల పోషణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భం దాల్చినది మొదలు పరసవానంతరం కూడా తీసుకోవలసిన పౌష్టికాహారం పై సూపర్వైజర్ సౌజన్య శ్రీ వివరించారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని, స్వచ్ఛమైన కూరగాయలు, ఆకుకూరలు, పప్పు దినుసులు, వాటిలో ఉండే పోషక విలువలను తెలియచెప్పారు. సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదైన వారికి ప్రభుత్వపరంగా అందించే పోషకాహారం, ప్రోత్సాహకాలను వివరించారు. కిశోర బాలికలలో వచ్చే రక్తహీనత, దాని నివారణకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ పండుగ

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఈస్టర్ పండుగను క్రైస్తవ సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజాము నుండి గతించిన వారి సమాధులను పూలమాలతో అలంకరించి కొవ్వొత్తులు వెలిగించి వారి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

విపత్కర పరిస్థితులను సామాజిక బాధ్యతతో ఎదుర్కొనే లక్ష్యంతో జనసేవాదళ్ పని చేస్తుంది

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

దేశ రక్షణలోనూ దేశంలో ఎదురవుతున్న విపత్కర పరిస్థితులను సామాజిక బాధ్యతతో ఎదుర్కొనే లక్ష్యంతోనే జనసేవాదళ్ రెడ్ షర్ట్ వాలంటరీలు పనిచేస్తారని జన సేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. జనసేవాదళ్ శిక్షణా తరగతులు గత 11 రోజులుగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నేతఅత్వంలో లో చిన్న కాకాని గ్రామంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి యువకులకు జన సేవాదళ్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఆదివారం మంగళగిరి మండలం చిన్నకాకాని గ్రామంలో జనసేవాదళ్ శిక్షణ ముగింపు సభను సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ఏఐవైఎఫ్ జాతీయ నాయకులు లెనిన్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జనసేవా దళ్ రాష్ట్ర కన్వీనర్ గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ దేశ రక్షణ దేశంలో ఎదురవుతున్నటువంటి విపత్కర పరిస్తితులను సామాజిక బాధ్యతతో ఎదుర్కొనే లక్ష్యంతోనే జనసేవా దళ్ రెడ్ ఆర్మీ పనిచేస్తుందని ఈశ్వరయ్య అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలకు పూర్తిచేసుకుని వందేళ్ళ పండుగను కూడా ఈ సంవత్సరం డిసెంబర్ 26వ తేదీన పండుగలగా నిర్వహించుకోవాలని అదేవిధంగా రెడ్ షర్ట్ వాలంటరీలతో లక్షలాదిమంది ప్రజల సమక్షంలో సిపిఐ శత వార్షికోత్సవాలు ఖమ్మంలో జరగబోతున్నాయని ఆయన అన్నారు. సమావేశంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు,గుంటూరు సిపిఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంతరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జంగాల చైతన్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, సిపిఐ చిన్న కాకాని గ్రామ మాజీ సర్పంచ్ బర్రా మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

హయ్యర్ పేట సమాధులు వద్ద పూలంకరణలు చేస్తున్న క్రైస్తవులు

ఈస్టర్ పర్వదినాన సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన సమాధుల తోట

ప్రజాశక్తి-తెనాలి

ఆదివారం ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఐతానగర్ నేలపాడు రోడ్డులో సమాధుల తోటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. క్రైస్తవులు ఉదయం 4 నుంచి సమాధులను పూలతో అలంకరించారు. సుదూర ప్రాంతాలనుంచి వచ్చి తమ బంధువులు సమాధుల వద్ద ప్రత్యేక అలంకరణలు చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఏపీ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సదస్సు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి మసీదు వీధిలోని బిస్మిల్లా వారి సామాజిక భవనంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సదస్సు జరిగింది. సదస్సుకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆకాశపు స్వామి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా గుంటూరు టీడీపీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ కేక్ కట్ చేశారు. అతిథి పోతినేని, నాయకులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ నాగులు మీరా, జంజనం వెంకట సాంబశివరావు, అసోసియేషన్ ప్రతినిధులు నల్లమోలు సుబ్రహ్మణ్యం, షేక్ రజాక్, చాదరాజుపల్లి భాస్కర్, మర్రి శివ బ్రహ్మం, బాపనపల్లి అంజయ్య, సయ్యద్ అలీ, తిరువీధుల భావన్నారాయణ, అజీమ్, లక్ష్మణ, ఆకాశపు బాలు, సయ్యద్ యూనష్ తదితరులు పాల్గన్నారు. సదస్సులో టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ గా ప్రభుత్వం అమరావతి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆకాశపు స్వామి పేరును నామినేట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య

ప్రనజాశక్తి - కొల్లిపర

మండల కేంద్రమైన కొల్లిపర శివారు గుద్ది బండి వారి పాలెం కు చెందిన యువతి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుడి బండి వారి పాలెం కు చెందిన జి రాజకుమారి (20) ఆదివారం మధ్యాహ్నం ఉరి పెట్టుకొనగా గమనించిన బంధువులు కొల్లిపర ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు తీసుకెళ్లగా డాక్టర్ మఅతి చెందినట్లు తెలిపారు రాజకుమారి స్వగ్రామం భట్టిప్రోలు మండలం పెదపాలెం గా తెలిపారు ఈమెకు 10 నెలల క్రితం గుడి బండి వారి పాలెం చెందిన వివాహం జరిగింది.

సీఎం పుట్టినరోజు సందర్భంగా చిన్నారుకుల అన్నదానం

ప్రజాశక్తి- తాడేపల్లి

తెలుగు రైతు గుంటూరు పార్లమెంటు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఉండవల్లి చిగురు ఆశ్రమంలో చిన్నారులకు అన్నదానం నిర్వహించి నోట్ పుస్తకాలు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి తాడేపల్లి మండలం మాజీ అధ్యక్షులు కొమ్మా రెడ్డి కిరణ్, పఠాన్ ఖాసింఖాన్, కళ్ళం గోవింద రెడ్డి, కళ్ళం చేతన్ రెడ్డి, కళ్ళం వాసు, తురకా నరేష్, జాన్‌ప్రకాష్, కొల్లి సురేష్, కంచర్ల రంగారావు, నల్లిబోయిన శ్రీను, బబ్బా తేజ, రమేష్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

నారాయణ విద్యార్థికి జెఇఇ మెయిన్స్‌లో 110వ ర్యాంకు

ప్రజాశక్తి - విపి సౌత్

మాచర్ల మండలం హసనాబాద్ తండాకు చెందిన కేతావత్ దిగేశ్వర్ నాయక్ జెఇఇ మెయిన్స్‌లో 110వ ర్యాంకు సాధించడంతో ఆదివారం పలువురు అభినందించారు. ఈసందర్భంగా దిగేశ్వర్ నాయక్ తండ్రి కేతావత్ రూప్లానాయక్ మాట్లాడుతు విజయవాడ పోరంకిలోని నారాయణ కాలేజీలో చదువుతున్న తమ కుమారుడికి ఆలిండియా స్థాయిలో 110వ ర్యాంకు రావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా దిగేశ్వర్ నాయక్ ర్యాంకు సాధించటం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

సైన్స్ ఫలాలు ప్రజలందరికీ దక్కాలి

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

సైన్స్ ఫలాలు సామాన్య ప్రజలందరికీ చేరువ అయినప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుందని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. అందరికీ దక్కాల్సిన సైన్స్ ఫలితాలు నేడు కార్పొరేట్ సంస్థలు పొందుతున్నాయని అన్నారు. ఆదివారం బ్రాడీపేటలోని యుటిఎఫ్ ఆఫీసులో నిర్వహించిన జెవివి కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో సైన్స్ కన్నా సూడో సైన్స్ ప్రచారం ఎక్కువగా జరుగుతుందని అన్నారు. దీని పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, జెవివి రాష్ట్ర కోశాధికారి రాజశేఖర్ రాహుల్ అన్నారు. నేడు సమాజం ఉన్న పరిస్థితుల్లో జెవివి లాంటి సైన్స్ సంస్థల అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు అన్నారు. మన దేశం శాస్త్ర పరిశోధనలలో చాలా వెనుకబడి ఉందని, శాస్త్ర పరిశోధనలకు నిధులు పెంచాల్సిన అవసరం ఉందని, టి.ఆర్.రమేష్ అన్నారు. శాస్త్రీయ దృక్పదం పెంపొందించుకొని ప్రతి విషయాన్ని శాస్త్రీయంగా ఆలోచించాలని డాక్టర్ ఎ.సత్యనారాయణ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్రా రామారావు, టి.జాన్‌బాబు, బి.ప్రసాద్, బి.ఉదయ్‌భాస్కర్, షేక్.అహ్మద్ హుస్సేన్, ఆర్.స్వాతి, అంకారావు, కె.అనురాధ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యు.రాజశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వారాహి ఇన్‌ఫ్రా గోల్డెన్ ప్రైమ్‌సిటీ బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

అమరావతి సమీపంలోని నరుకుళ్ళపాడులో వారాహి ఇన్‌ఫ్రా వారి గోల్డెన్ ప్రైమ్ సిటీ వెంచర్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఆదివారం వారాహి ఇన్‌ఫ్రా చైర్మన్ కండవీటి శ్రీనివాసరావు, డైరెక్టర్లు దేవమిత్ర రాజా, అరుణ్ ప్రశాంత్, సాయి ఆదిత్య స్కూల్ డైరెక్టర్ రవీంద్ర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ లక్కీ డిప్ ద్వారా గెలుపొందిన వారికి హుందాయ్ కారు, రాయల్ ఎన్‌ఫీల్డ్, టివిఎస్ స్కూటీని బహుమతులుగా అందచేశారు. గోల్డెన్ ప్రైమ్‌సిటీ 12 ఎకరాల విస్తీర్ణంలో, విశాలమైన రోడ్‌లతో, ఉడా అనుమతులతో ఏర్పాటు చేసినట్లు చైర్మన్ తెలిపారు. వెంచర్ లాంచింగ్ సందర్భంగా ప్లాట్ బుక్ చేసుకున్న వారికి 2 గ్రాముల బంగారు కాయిన్ అందచేశారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న చైర్మన్, తదితరులు

పార్కిన్సన్స్ వ్యాధిపై అవగాహన పెంచుకోండి

ప్రముఖ న్యూరో వైద్యులు శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పార్కిన్సన్స్ వ్యాధి నివారణకు సంబంధిత రోగులు ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని శ్రీనివాస న్యూరో సెంటర్ వైద్యులు డాక్టర్ గంటా శ్రీనివాసరావు కోరారు. సిప్లా కంపెనీ ఆధ్వర్యంలో స్థానిక కొరిటపాడు వాకింగ్ ట్రాక్‌లో ఆదివారం పార్కిన్సన్స్ వ్యాధిపై అవగాహన సభ జరిగింది. అలాగే యోగా శిబిరం నిర్వహించారు. ఈ వ్యాధి సోకిన వారికి శరీరంలోని వివిధ భాగాలు దశల వారీగా దెబ్బతింటాయని, చివరికి మరణం సంభవించే అవకాశాలు కూడా ఉంటాయన్నారు. అందువల్ల ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక స్థాయిలోనే చికిత్సలు తీసుకోవాలని కోరారు. వైద్యులను సంప్రదించకుండా ఎటువంటి మందులు వాడకూడదన్నారు. కార్యక్రమంలో వాకర్స్, స్థానికులు, కంపెనీలు ప్రతినిధులు సయ్యద్ ఇర్ఫాన్, షేక్ జానీ భాష, శ్రీరాం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

వాకింగ్‌లో పాల్గొన్న డాక్టరు శ్రీనివాసరావు తదితరులు

ఖరీఫ్‌కు ముందస్తు సన్నద్ధత

భూ సార పరీక్షలు నిర్వహిస్తున్నాం

వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎన్. వెంకటేశ్వర్లు

ఖరీఫ్‌కు ముందస్తు కసరత్తు చేస్తున్నట్టు వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. వేసవిలో కూడా స్వల్ప కాలిక వంగడాలతో అపరాలు సాగుకు అవకాశం ఉందని ఈమేరకు కొంత మంది రైతులు సన్నద్ధం అయ్యారని ఆయన తెలిపారు. ఖరీఫ్‌లో పంట సాగుకు ముందే భూసారాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. ప్రి మాన్‌సూన్ డ్రై సోయింగ్స్ పథకం ద్వారా 30 రకాల విత్తనాలు వెదజల్లడం ద్వారా ఉత్పత్తులు సాధించడం,లేదా భూమిలో దున్నేడం ద్వారా భూమికి పోషకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజాశక్తి ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలు తెలియజేశారు.

వేసవిలో పంటల సాగుకు అవకాశం ఉందా?

వేసవిలో బోర్లు, నీటి వసతి వున్న భూముల్లో సాగుకు అవకాశం ఉంది. ప్రధానంగా స్వల్పకాలిక పంటల సాగుకు రైతులు మొగ్గుచూపుతారు. 65 రోజుల్లో ముగిసే మినుము, పెసర,పిల్లిపెసర సాగుకు అవకాశం ఉంది. వాస్తవంగా నీటి వసతి లేని వారు ఏ పంటలు వేయకూడదు. ఇప్పటికే జొన్న, మొక్కజొన్న కోతలు పూర్తయిన ప్రాంతాల్లో కొంత మంది మాత్రమే వేసవిలో అపరాల సాగుకు సన్నద్ధం అయ్యారు. కానీ తాము వేసవిలో పంటల సాగుకు ప్రోత్స హించబోం. నీటి వసతి ఉన్న వారు మాత్రమే ఆసక్తి చూపాలి.

ఖరీఫ్‌కు ముందస్తు సన్నద్ధత?

జిల్లాలో భూ సారాన్ని పెంచేందుకు 1700 క్వింటాళ్ల గ్రీన్ మెన్యూర్ విత్తనాలు అందిస్తున్నాం. పిల్లిపెసర విత్తనాలు 50 శాతం సబ్సిడీతో కిలో రూ.90కి పొందవచ్చు. డైయించా అనే రకం 50 శాతం సబ్సిడీతో రూ.61.50కి అందిస్తాం. వీటిని సాగు చేసి తిరిగి భూమిలోనే దున్నేస్తే భూసారం పెరుగుతుంది. వేసవిలో వేసే పంటల వల్ల కొంత దిగుబడి రావచ్చు. లేదంటే భూమిలోనే దున్నేయం వల్ల భూమిలో పోషక విలువలు పెంపునకు దోహదపడతాయి. అందువల్ల ఈ ప్రి మాన్‌సూన్ డ్రై సోయింగ్స్ (పిఎండిఎస్) పథకాన్ని అమలు చేస్తున్నాం. వేసవిలో భూమి ఖాళీగా ఉంచకుండా స్థిరమైన భూసారాన్ని అందించడానికి అవకాశం దక్కుతుంది. ప్రధానంగా చౌడు భూముల్లో ముందస్తుగా జిప్సం, జీలుగ, పిల్లిపెసర వేయడం తప్పనిసరి.

భూ సారం పరీక్షలు జరుగుతున్నాయా?

జిల్లాలో ఇప్పటి వరకు 13 వేల శ్యాంపిల్స్ తీశాం. భూ సారాన్ని పెంచేందుకు రైతులకు తగిన సూచనలు చేస్తున్నాం. భూ సార పరీక్షలు తరువాత సాయిల్ హెల్త్ కార్డులు అందిస్తాం. గతేడాది 10,800 మందికి హెల్త్ కార్డులు అందించాం. భూముల ఆరోగ్యంపై ప్రధానంగా దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మట్టి పరీక్షల ద్వారా ఆమ్ల,క్షార లవణాల స్థాయితో పాటు పాస్పరస్, పొటాషియం,. ఆర్గానిక్ కార్బన్ , సల్ఫర్, జింక్, ఐరన్, కాపర్, బోరాన్, మేగ్నిషియం నేలలో ఏ మోతాదులో ఉన్నాయో తెలుస్తాయి. ఆయా నేలలోని లోపాలను గుర్తించి పోషకాల పెంపునకు సూచనలు చేస్తాం. మే 15 కల్లా సాయిల్ హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది.

(ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి)

కార్యాలయాల విభజన ఇంకెన్నాళ్లో...

ఒకే భవనంలో నలుగురు ఎంఇఒలు విధులు

గుంటూరు మండల విద్యాశాఖ కార్యాలయం

ప్రజాశక్తి-గుంటూరు

మండలాల వారీగా విద్యాశాఖ అధికారుల విభజన చేసి దాదాపు మూడేళ్ల అవుతున్నా గుంటూరులో మాత్రం కార్యాలయాల విభజన ఇంత వరకూ పూర్తి కాలేదు. జిల్లాలో అధికంగా స్కూళ్లు, విద్యా ర్థులు ఉన్న విద్యార్థులు ఉన్న గుంటూరులో ఇటువంటి పరిస్థితి నెలకొనటం విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కని పిస్తుంది. పలు ఉపాధ్యాయ సంఘాలు ఉన్నతాధికారులకు కార్యా లయాలను తూర్పు, పశ్చిమ మండలా లుగా విభజన చేయాలని అనేక సార్లు విన్నవించినా ఫలితం లేక పోయింది. కనీసం కార్యాలయ బోర్డులు కూడా మార్చకపోవటం గమనార్హం. గుంటూరు నగరంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కలిపి పశ్చిమ మండలంలో 285 పాఠశాలలు, తూర్పు మండలంలో 215 పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల పర్యవేక్షణ, ప్రభుత్వ ఉపాధ్యా యులకు వేతనాలు, సర్వీసు అంశాలు, విద్యార్థులకు సంబంధించిన యుడైస్, ఇతర వివరాల నమోదు, అప్‌డేషన్ నిరంతర ప్రక్రియగా ఉంటుంది. గతంలో ఒకే ఎంఇఒ ఉన్న ప్రస్తుత భవనంలో మండలానికి ఇద్దరు ఎంఇఒలు చొప్పున నలుగురు ఎంఇఒలు ఉన్నారు. సరిపడా గదులు లేకపోవటంతో ఇరుకుగా ఉంటుంది. గుంటూరు పశ్చిమ ఎంఇఒ కంప్యూటర్ ఆపరేటర్లు, సిఆర్‌పిలు ఉండే చోటే కుర్చీ వేసుకొని కూర్చుకుంటున్నారు. గదులు లేకపోవటంతో రెండు మండలాల ఎంఇఒ-2లు ఒకే గదిలో ఉంటున్నారు. ఇంత పెద్ద మండలంలో కార్యాలయాలను వేరు చేయకపోవటం ఉపాధ్యాయులకు అసౌకర్యంగా ఉందని విమర్శలు వస్తున్నాయి. కాగా ఇటీవల కాలంలో అధికారుల మధ్య సఖ్యత, సమన్వయం లేదనే ప్రచారం జరుగుతుంది. అంతేకాకుండా సిబ్బంది కొరత వేధిస్తుంది. కంప్యూటర్ ఆపరేటర్లు సరిపడా లేరు. మండలానికి ముగ్గురు చొప్పున పోస్టులు మంజూరు కాగా, ఇద్దరిద్దరే పనిచేస్తున్నారు. ఇతర సిబ్బంది కూడా రెండు కార్యాలయాలు ఒకే చోట ఉండటంతో రెండు చోట్లా సేవలు అందిస్తున్నారు. ఇప్పటికైనా కార్యాల యాలు విభజన చేసి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాలని కోరుతున్నారు.

బాబు మౌనం దక్షిణాది ప్రజల భవిష్యత్తుకు నష్టం : యోగేంద్ర యాదవ్

ప్రజాశక్తి-గుంటూరు

బిజెపి తలపెట్టిన పార్లమెంటు నియోజక వర్గాల పునర్విభజన రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ దేశాన్ని ముక్కలుగా చేసే ప్రమాదంలోకి నెడుతుందని స్వరాజ్ ఇండియా భారత్‌జోడో అభియాన్ వ్యవస్థాపకులు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీ సభ్యులు యోగేంద్ర యాదవ్ అన్నారు. ఆదివారం గుంటూరు అమరావతి రోడ్డులోని బి.వి.ఆర్ కన్వెన్షన్‌లో జరిగిన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన దుష్ఫలితాలు అనే అంశంపై యోగేంద్ర యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కీలక ఉపన్యాసం చేశారు. బీపీ మండల్‌సేన రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆల.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తొలుత మండల్ విగ్రహానికి, అలాగే బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాగూర్ విగ్రహానికి అతిధులు, ఆహ్వానితులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.యోగేంద్ర యాదవ్ మాట్లాడుతూ భారత సమాజాన్ని ఒక పిరమిడ్ రూపంలో భావిస్తే దాని ఆధారంలో అధికంగా ఎస్సీ, ఎస్టీ ఓబీసీ మైనారిటీ మహిళ అగ్రవర్ణాల పేదలే ఉంటారని పేర్కొన్నారు. కొందరు స్వార్ధనాయకులు తమ పదవుల కోసం దేశ సమగ్రతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. నిన్నటి వరకు దేశమంతా ఒకే పన్ను...రేపు ఒకే భాష.. ఎల్లుండి ఒక్కడే నాయకుడు.. ఒక్కటే పార్టీ అనే భావంతో ముందుకెళ్తుందని అన్నారు. ఈవిధానం ఐరాపాలోని జర్మనీ సంప్రదాయంగా ఆయన అభివర్ణించారు. భారతదేశం భిన్న భాషలతో, భిన్న మతాలతో, భిన్న భౌగోళిక స్వరూపాలతో వెలుగొందుతూ ఐకమత్యంగా ప్రపంచ పటంలో ఉన్నతంగా కొనసాగుతుందన్నారు. ఇలాంటి పరిస్థితులలో మన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వారి ఆధిపత్య ధోరణితో అందరి స్వేచ్ఛను అణగదొక్కేలా కుట్ర జరుగుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గాల పునర్విభజనపై మౌనం వహిస్తూ రాష్ట్రాలపై బిజెపి శాశ్వత ఆదిపత్య ధోరణికి మద్దతు పలుకుతూ దక్షిణాది ప్రాంతాల భవిష్యత్తు హక్కులని కాలరాస్తున్నారని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు, టిటిడి సభ్యులు జంగా కృష్ణమూర్తి, ఆచార్య నాగార్జునా విశ్వవిద్యాలయ మాజీ రిజిస్ట్రార్ ఎన్.రంగయ్య, మాజీ విద్యాశాఖ మంత్రి డొక్కామాణిక్యవరప్రసాద్, మాజీ ఎమ్మెల్యే మస్తాన్‌వలి, ఎపి హైకోర్టు న్యాయవాది వై.కోటేశ్వరరావు, దాసరి శివకుమార్, మహాత్మా గాంధీ కాలేజీ వ్యవస్థాపకులు డాక్టర్ డి.ఆర్.సుబ్రహ్మణ్యం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు ప్రొఫెసర్ అంజిరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, జనచైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.

యోగేంద్ర యాదవ్‌ను అభినందిస్తున్న నాయకులు